Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

అంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 35] AMARAVATI, MONDAY, 25th SEPTEMBER, 2023.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th September, 2023.

## L. A. Bill No. 35 of 2023

**A BILL TO AMEND THE ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION (ENTRUSTMENT OF ADDITIONAL FUNCTIONS WITH RESPECT TO THE SERVICES OF UNIVERSITIES) ACT, 2017.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the Services of Universities) (Amendment) Act, 2023. *Short Title and commencement.*

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

2. In the Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the Services of Universities) Act, 2017, in the Schedule,- *Amendment of the Schedule.* *Act No.3 of 2018.*

(i) for clause (i), the following shall be substituted, namely-

"(i) All the Public Universities established in the State under Section 3 of the Andhra Pradesh Universities Act, 1991 as amended from time to time."

(ii) for clause (vi), the following shall be substituted namely,-

"(vi) All the Public Universities established in the State under Section 3 of the Jawaharlal Nehru Technological Universities Act, 2008 as amended from time to time."

(iii) for clause (vii), the following shall be substituted, namely,-

"(vii) Rajiv Gandhi University of Knowledge Technologies established in the State under the Rajiv Gandhi University of Knowledge Technologies Act, 2008 as amended from time to time."

(iv) for clause (xii), the following shall be substituted, namely ,-

"(xii) Dr.Abdul Haq Urdu University established in the State under Section 3 of the Dr.Abdul Haq Urdu University Act, 2016 as amended from time to time."

(v) after clause (xiii), the following clauses shall be added, namely-

"(xiv) The Cluster University, Kurnool established in the State under Section 3 of the Cluster University (Kurnool) Act, 2019 as amended from time to time,

(xv) Dr. Y.S.R Architecture and Fine Arts University established in the State under Section 3 of the Dr. Y.S.R Architecture and Fine Arts University Act, 2008 as amended from time to time.

(xvi) Any other Public University established in the State under an Act of Andhra Pradesh State Legislature."

Repeal and savings of the Ordinance No. 11 of 2023.

3. (1) The Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the Services of Universities) (Amendment) Ordinance, 2023 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

Through the Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the Services of Universities) Act, 2017 (Act No.3 of 2018), the Andhra Pradesh Public Service Commission has been entrusted the additional functions with respect to providing the services to the Universities.

Under section 3 of Act No.3 of 2018, the Andhra Pradesh Public Service Commission is entrusted to conduct the Written Test, in addition to the minimum norms prescribed in the Acts of the respective Universities, for recruitment of Teachers and Administrative/Ministerial Staff of the University on the decision of the Executive Council/Board of Management/ Executive Board of the University concerned by entering into a Memorandum of Understanding (MoU) with the University concerned. If the same category of posts in the same subject are requisitioned for recruitment by different Universities, a common written test may be conducted for all such posts.

13 Universities have been included in the schedule of the Act.

The State Government is contemplating to fill up the vacancies of Assistant Professors, Associate Professors, Professors in various Departments/Subjects in Universities duly fixing the schedule.

Certain names of the universities are not yet included in the schedule of the Act No.3 of 2018, so as to extend the services by the Andhra Pradesh Public Service Commission and names of certain Universities have been changed through the amendment Acts.

In the light of the decision of the Government to fill up the vacancies in the universities, it is necessary to include the names of these universities to get services of Andhra Pradesh Public Service Commission. Hence, it is necessary to amend the schedule of the Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the Services of Universities) Act.

2017 (Act No.3 of 2018) to include the names of certain Universities and change of names of certain Universities in the public interest so as to get the services of Andhra Pradesh Public Service Commission.

And whereas, the subject matter needs immediate action in view of the fact that if necessary amendments to the Statute are not immediately affected, the qualified un-employed youth would be affected.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the Services of Universities) (Amendment) Ordinance, 2023. (A.P. Ordinance No. 11 of 2023) was promulgated by the Governor on the 14th September, 2023.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**Y.S. JAGAN MOHAN REDDY,**
*Chief Minister of Andhra Pradesh.*

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**Y.S. JAGAN MOHAN REDDY,**
*Chief Minister of Andhra Pradesh*

**MEMORANDUM UHDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the Services of Universities) (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Y.S. JAGAN MOHAN REDDY,**
*Chief Minister of Andhra Pradesh.*

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబరు నెల, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 35వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (విశ్వవిద్యాలయముల సర్వీసులకు సంబంధించి అదనపు కృత్యములను అప్పగించుటకైన) చట్టము, 2017ను సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (విశ్వవిద్యాలయముల సర్వీసులకు సంబంధించి అదనపు కృత్యములను అప్పగించుటకైన) (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (విశ్వవిద్యాలయముల సర్వీసులకు సంబంధించి అదనపు కృత్యములను అప్పగించుటకైన) చట్టము, 2017లోని అనుసూచిలో,- అనుసూచికి సవరణ. 2018లోని 3వ చట్టము.

(i) ఖండము (i)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(i) ఆయా సమయములలో సవరించబడినట్టి ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయముల చట్టము, 1991లోని 3వ పరిచ్ఛేదము క్రింద రాష్ట్రములో స్థాపించబడిన అన్ని పబ్లిక్ విశ్వవిద్యాలయములు.".

(ii) ఖండము (vi)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(vi) ఆయా సమయములలో సవరించబడినట్టి జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయముల చట్టము, 2008లోని 3వ పరిచ్ఛేదము క్రింద రాష్ట్రములో స్థాపించబడిన అన్ని పబ్లిక్ విశ్వవిద్యాలయములు.".

(iii) ఖండము (vii)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(vii) ఆయా సమయములలో సవరించబడినట్టి రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతికతల విశ్వవిద్యాలయ చట్టము, 2008 క్రింద రాష్ట్రములో స్థాపించబడిన రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతికతల విశ్వవిద్యాలయము.".

(iv) ఖండము (xii)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(xii) ఆయా సమయములలో సవరించబడినట్టి డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయ చట్టము, 2016లోని 3వ పరిచ్ఛేదము క్రింద రాష్ట్రములో స్థాపించబడిన డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయము.".

(v) ఖండము (xiii) తరువాత ఈ క్రింది ఖండములను చేర్చవలెను, అదేదనగా,-

"(xiv) ఆయా సమయములలో సవరించబడినట్టి క్లస్టర్ విశ్వవిద్యాలయ (కర్నూలు) చట్టము, 2019లోని 3వ పరిచ్ఛేదము క్రింద రాష్ట్రములో ఏర్పాటు చేయబడిన క్లస్టర్ విశ్వవిద్యాలయము, కర్నూలు.

(xv) ఆయా సమయములలో సవరించబడిన డా.వై.ఎస్.ఆర్ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయ చట్టము, 2008లోని 3వ పరిచ్ఛేదము క్రింద రాష్ట్రములో ఏర్పాటు చేయబడిన డా.వై.ఎస్.ఆర్ వాస్తు శిల్పశాస్త్ర మరియు లలితకళల విశ్వవిద్యాలయము.

(xvi) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి చట్టము క్రింద రాష్ట్రములో స్థాపించబడిన ఏదేని ఇతర పబ్లిక్ విశ్వవిద్యాలయము.".

2023లోని 11వ అధ్యాదేశము రద్దు మరియు మినహాయింపులు.

3. (1) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (విశ్వవిద్యాలయముల సర్వీసులకు సంబంధించి అదనపు కృత్యములను అప్పగించుటకైన) (సవరణ) అధ్యాదేశము, 2023 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (విశ్వవిద్యాలయముల సర్వీసులకు సంబంధించి అదనపు కృత్యములను అప్పగించుట) చట్టము, 2017 (2018లోని 3వ చట్టము) ద్వారా విశ్వవిద్యాలయములకు సర్వీసులను అందించుటకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషనుకు అదనపు కృత్యములను అప్పగించినది.

సంబంధిత విశ్వవిద్యాలయముతో ఒక అవగాహనా పత్రమును (ఎంఓయు) కుదుర్చుకొనుట ద్వారా సంబంధిత విశ్వవిద్యాలయము యొక్క కార్యనిర్వాహక మండలి యాజమాన్య బోర్డు/కార్యనిర్వాహక బోర్డు నిర్ణయముపై విశ్వవిద్యాలయ బోధకులు మరియు పరిపాలక/మినిస్టీరియల్ సిబ్బంది నియామకము కొరకు ఆయా విశ్వవిద్యాలయముల చట్టములలో విహితపరచిన కనీస విధివిధానములకు అదనముగా వ్రాత పరీక్షను నిర్వహించుటకై 2018లోని 3వ చట్టములోని 3వ పరిచ్ఛేదము క్రింద ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషనుకు అప్పగించడం జరిగినది. వేరువేరు విశ్వవిద్యాలయములు నియామకము కొరకు అదే సబ్జెక్టులో అదే కేటగిరీ పోస్టులు అభ్యర్థించబడినచో, అట్టి అన్ని పోస్టులకు ఒక ఉమ్మడి వ్రాత పరీక్షను నిర్వహించవలెను.

చట్టములోని అనుసూచిలో 13 విశ్వవిద్యాలయములు చేర్చబడినవి.

సరియైన విధముగా షెడ్యూలును నిర్ణయిస్తూ విశ్వవిద్యాలయములలోని వివిధ శాఖలు/ సబ్జెక్టులలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల ఖాళీలను భర్తీ చేయవలెనని రాష్ట్ర ప్రభుత్వము భావిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను సేవలను అందించడానికి గాను, కొన్ని విశ్వవిద్యాలయముల పేర్లను 2018లోని 3వ చట్టపు అనుసూచిలో ఇంకనూ చేర్చుట జరగనందుననూ మరియు సవరణ చట్టముల ద్వారా కొన్ని విశ్వవిద్యాలయముల పేర్లు మార్చబడినవి.

విశ్వవిద్యాలయములలో ఖాళీలను భర్తీ చేయవలెనన్న ప్రభుత్వ నిర్ణయము దృష్ట్యాను, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను సేవలను పొందుటకు ఈ విశ్వవిద్యాలయముల పేర్లను చేర్చవలసిన అవసరమున్నందుననూ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను సేవలను పొందుటకు గాను ప్రజాహితము దృష్ట్యా కొన్ని విశ్వవిద్యాలయముల పేర్లను చేర్చుటకు మరియు కొన్ని విశ్వవిద్యాలయముల పేర్లను మార్చుటకై ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (విశ్వవిద్యాలయముల సర్వీసులకు సంబంధించి అదనపు కృత్యములను అప్పగించుట) చట్టము, 2017 (2018లోని 3వ చట్టము)లోని అనుసూచిని సవరించవలసిన అవసరమున్నది.

పరినియమమునకు అవసరమైన సవరణలను వెంటనే చేయకపోయినచో అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు నష్టం కలుగుతుందన్న వాస్తవాంశం దృష్ట్యా ప్రస్తుత విషయాంశంపై వెంటనే చర్య తీసుకొనవలసిన అవసరమున్నది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున గవర్నరు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (విశ్వవిద్యాలయముల సర్వీసులకు సంబంధించి అదనపు కృత్యములను అప్పగించుటకైన) (సవరణ) అధ్యాదేశము, 2023 (2023లోని 11వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 14 సెప్టెంబరు, 2023వ తేదీన జారీచేశారు.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశ పెట్టుటకు ఉద్దేశించినది.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను (విశ్వవిద్యాలయముల సర్వీసులకు సంబంధించి అదనపు కృత్యములను అప్పగించుటకైన) (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,<br>ముఖ్యమంత్రి

డా. పి.పి.కె. రామాచార్యులు,<br>ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.